క్లుప్తంగా

వైభవంగా షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం



సాయిబాబాకు మహా హారతి ఇస్తున్న శిల్పి రాజ్‌కుమార్, జానకి దంపతులు

కొత్తపేట: వుడయార్ శిల్పాశ్రమంలో ప్రతిష్ఠించిన షిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శిల్ప కళా ప్రాంగణంలో ప్రముఖ జాతీయ శిల్పి డి.రాజ్‌కుమార్ వుడయార్, జానకి దంపతుల ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు జరిపించారు. వేద పండితులు పిడపర్తి రవి, దెందులూరి శ్రీనివాస్ తదితరులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం షిర్డీసాయిబాబాకు విశేషార్చనలో భాగంగా పుష్పార్చన, 18 రకాల అఖండ హారతులతో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఉసిరి వృక్ష పూజ, కార్తిక అన్న సమారాధన జరిగింది. సాయంత్రం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అవగాహన సదస్సు

సఖినేటిపల్లి: గుడిమూలలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహణపై సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు జేసీఎస్ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 99.5 శాతం మేనిఫెస్టో అమలు చేసిన విధానాన్ని వివరించాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు తాడి సహదేవ్ పాల్గొన్నారు.

మోహన్ సేవలు మరువలేనివి



మోహన్ జయంతి సభలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

మామిడికుదురు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా దివంగత మిండగుదుటి మోహన్ అందించిన చేసిన చిరస్మరణీయమైనవని జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు పేర్కొన్నారు. మోహన్ జయంతిని గురువారం అప్పనపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సేవలందించిన మోహన్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, ఎంపీటీసీ బొంతు నీలిమ, పీఏసీఎస్ చైర్మన్ గెడ్డం కృష్ణమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాము, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, పార్టీ నేతలు నెల్లి దుర్గాప్రసాద్, తులా గోపాలకృష్ణ, కంకిపాటి వెంకటేశ్వరరావు, తులా నాగరాజు, గెడ్డం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కవి జానకీరామరాజు చిరస్మరణీయుడు



జానకీరామరాజుకు నివాళులర్పిస్తున్న ప్రముఖులు

రాజోలు: కవి అల్లూరి జానకీరామరాజు చిరస్మరణీయుడని హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీ కృష్ణంరాజు అన్నారు. గురువారం చింతలపల్లిలో జానకీరామరాజు శతజయంతి మహోత్సవాలను ఆయన కుమారుడు అల్లూరి నరసింహారాజు నిర్వహించారు. తెలుగు పండితుడు జ్వాల సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవీ సూర్యనారాయణరాజు జ్యోతిప్రజ్వలన చేశారు. జాతీయ ఉద్యమాల్లో జానకీరామరాజు ప్రముఖపాత్ర వహించారని, కవిగా, గాంధేయవాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఈ ప్రాంతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారని వక్తలు కొనియాడారు. అవధాని కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ మాట్లాడారు. స్థానిక హైస్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

కొత్తపేట: పుట్టపర్తి సత్యసాయి జన్మదినోత్సవాన్ని గురువారం కొత్తపేటలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సత్యసాయి ప్రశాంతి నిలయంలో సమితి కన్వీనర్ కె.సత్యనారాయణమూర్తి, సీనియర్ సభ్యుడు సుతాపల్లి లక్ష్మీనారాయణరావు ఆధ్వర్యంలో వంద మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిపారు.

పల్లకీలో ఊరేగింపు

పి.గన్నవరం: భగవాన్ సత్యసాయిబాబా జయంతి వేడుకలను స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ చొల్లంగి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పల్లకీలో స్వామివారి ఊరేగింపు, భక్తులకు అన్న సమారాధన జరిగింది.

అష్టదళ సేవా పుష్పంలో..

రావులపాలెం: సత్య సాయి జన్మదిన వేడుకలను రావులపాలెంలోని సత్యసాయి అష్టదళ సేవా పుష్పం (సేవ కేంద్రం)లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి.

పేదరిక నిర్మూలనే జగన్ ధ్యేయం

గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



చింతలూరులో సచివాలయ భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చిర్ల జగ్గిరెడ్డి

ఆలమూరు: ప్రజాభ్యుదయమే ధ్యేయంగా రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేస్తూ, అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ, పేదరిక నిర్మూలన కోసం విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దక్షత దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని చింతలూరులో గురువారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, నియోజకవర్గ బూత్ కమిటీ మేనేజర్ నామాల శ్రీనివాసు, సర్పంచ్ మార్గని కరుణ, వైస్ ఎంపీపీ నేలపూడి రత్నకుమారి, ఆలయ కమిటీ చైర్మన్ నూకపెయ్యి సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మూడో విడత గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దళారీ వ్యవస్థ లేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుని ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికి కోసం దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. స్థానిక ఎస్సీ, బీసీ ఏరియాల్లో దీర్ఘకాల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యేకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

గ్రామంలో ఉన్న నూకాంబిక అమ్మవారి ఆలయంలో రూ.1.60 కోట్లతో చేపట్టిన నిర్మాణ పనులను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పరిశీలించారు. పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు నెక్కంటి వెంకట్రాయుడు, మోటుపల్లి వెంకన్న, సర్పంచ్‌లు నేలపూడి లావణ్య, ఏడిద సత్యశ్రీ, పెంటపాటి శ్యామల, దూలం వెంకటలక్ష్మి, చింతపల్లి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ నెక్కంటి ప్రమీల, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణరెడ్డి, నల్లి రాజు, కుడుపూడి లోవ సత్యనారాయణ, మార్గాని ఏసు తదితరులు పాల్గొన్నారు.

సేవ లక్ష్యంగా ట్రస్టు ఏర్పాటు

మామిడికుదురు: సామాజిక సేవా కార్యక్రమాలే లక్ష్యంగా చింతా చంద్రమ్మ, గంగిశెట్టి, భాను ప్రసాద్ మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేశామని కొమరాడ గ్రామానికి చెందిన ట్రస్టు ఫౌండర్ చైర్మన్ చింతా భాస్కరరావు గురువారం తెలిపారు. విద్యార్థులకు, వృద్ధులకు, పేదలకు ఆర్థిక సాయం లక్ష్యంగా ఈ ట్రస్టును ఏర్పాటు చేశామన్నారు. మామిడికుదురులోని ఎస్సీ హాస్టల్‌కు పది బెడ్లు అందించనున్నట్టు చెప్పారు.

పరీక్షపై అవగాహన

రాజోలు: ఇంటర్ ఎంపీసీ విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్‌బీ పరీక్షపై రాజోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన కల్పించారు. ఇంటర్ ఎంపీసీ సెకండియర్ విద్యార్థిని బి.ప్రియాంక పరీక్ష విధానాన్ని వివరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.గణేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. డిసెంబర్ 15న ఉదయం 10.30 నుంచి 11.30 వరకూ ఆన్‌లైన్ కెరియర్ ఆటిట్యూడ్ టెస్ట్ ఉంటుందన్నారు. ఉత్తీర్ణులైనవారికి ఉద్యోగం, ఉన్నత చదువుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు.

వైఎస్సార్ జగనన్న కాలనీల ఏర్పాటు చారిత్రాత్మకం

- 437 మందికి ఇళ్ల, 55 మందికి లంక భూమి పట్టాలు
- పంపిణీ చేసిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



చొప్పెల్లలో మహిళకు పసుపు, కుంకుమలతో ఇంటి పట్టాను అందజేస్తున్న జగ్గిరెడ్డి

ఆలమూరు: పేద ప్రజలందరికీ సొంతింటి కల సాకారం చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పంతో నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది ఎకరాలు కొనుగోలు చేసి, అర్హులైన 17,665 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జాతీయ స్థాయిలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని చొప్పెల్లలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి ఆధ్వర్యంలో గురువారం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దంగేటి చంద్రకళ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు సిగ్గుపడేలా రూ.కోట్ల విలువైన ఇళ్ల స్థలాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు పంపిణీ చేస్తున్నారన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, త్వరితగతిన అభివృద్ధి చేసి వైఎస్సార్ జగనన్న కాలనీలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారన్నారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో అర్హులైన 437 మంది మహిళలకు ఆడపడుచు కట్నంగా పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు, గాజులతో ఇళ్ల పట్టాలను అందజేశారు. అలాగే 55 మంది రైతులకు లంక పట్టాలను పంపిణీ చేశారు.

రూ.61.8 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

చొప్పెల్లలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21.8 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించారు. కాపు కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, బూత్ కమిటీ మేనేజర్ నామాల శ్రీనివాసు, పీఏసీఎస్ అధ్యక్షుడు మోటుపల్లి వెంకన్న, ఉప సర్పంచ్ తోరాటి దుర్గారావు, సుంకర కామరాజు, దియ్యన వీర్రాజు, మన్యం వీరబాబు నల్లి రాజు, తహసీల్దార్ ఐపీ శెట్టి, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త డంపింగ్‌కు గ్రామస్తులు సహకరించాలి

ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట : మాచవరంలో ఏడాదిగా అపరిష్కృతంగా ఉన్న చెత్త డంపింగ్ సమస్యకు గ్రామస్తులు సహకరించాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, డీపీఓ కృష్ణకుమారి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మాచవరం చెత్త డంపింగ్ సమస్యపై అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. నెలల తరబడి గ్రామంలో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మాచవరం శివారు శ్మశానవాటిక సమీపంలో రూ.12 లక్షల వ్యయంతో సంపద కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, గతంలో అక్కడ డంపింగ్ చేసేవారని వివరించారు. హడ్కో కాలనీ వద్ద నున్న శ్మశాన వాటిక సమీపంలో చెత్తను వేసేవారని అక్కడి స్థానికులు వివరించారు. దీనిపై జిల్లా అధికారులు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో సమస్య తీవ్రమైందని స్థానికులు ఆరోపించారు. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడంతో, గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్సై చైతన్యకుమార్ వారిని వారించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెత్త డంపింగ్‌కు హడ్కోకాలనీ, మాచవరం సంపద కేంద్రం సమీపంలోని ప్రజలు సహకరించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో రెండేసి ట్రాక్టర్ల చొప్పున చెత్తను డంపింగ్ చేస్తారని, ఆరు నెలల పాటు కొనసాగుతుందన్నారు. డీఎల్‌పీఓ పి.బొజ్జిరాజు, ఎంపీడీఓ కె.సత్యనారాయణ, నాయకులు పేరి శ్రీను, వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి నిరంతర కృషి

లీజు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిట్టిబాబు



బెల్లంపూడిలో రైతులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

పి.గన్నవరం: రైతుల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని బెల్లంపూడి గ్రామానికి చెందిన 184 మంది పేద రైతులకు 61.5 ఎకరాల లంక భూమిని ఐదేళ్ల కాల పరిమితితో లీజు పట్టాలను గురువారం ఆయన పంపిణీ చేశారు. సర్పంచ్ బండి మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పట్టాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి మాట్లాడుతూ పట్టాలు పొందిన రైతులకు బ్యాంకు రుణాలు కూడా ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్, డీటీ బి.గోపాలకృష్ణ, నాయకులు బండి రమేష్, సాధనాల రమేష్, బండి రాంబాబు, కత్తుల విక్టర్‌బాబు, వి.రాంబాబు, బి.గోవిందరావు, డి.శ్రీనివాస్, వీరన్న, ఆర్ఐ పి.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న అంటే భరోసా

ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



వాకలగరువులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట: ప్రతి కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు సంక్షేమ లబ్ధి చేకూర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. వాకలగరువు సచివాలయంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. సచివాలయం వద్ద పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజా సంకల్ప యాత్ర ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి వారి సమస్యలు తెలుసుకున్నారని, ఎన్నికల హామీలు 99 శాతం అమలు చేశారని పేర్కొన్నారు. జేసీఎస్ నాయకుడు కోట సత్తిబాబు ఇంటి వద్ద అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, సర్పంచ్ మద్దింశెట్టి దొరబాబు, కేతా రాజు, చప్పిడి రాజు, వాకపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాల్లో మార్పులు



గొంది పంచాయతీ వద్ద పథకాల బోర్డు ఆవిష్కరించిన శివకుమార్, శుభాకర్



పలివెలలో బుక్‌లెట్ అందజేస్తున్న గొల్లపల్లి డేవిడ్‌రాజు, మార్గన గంగాధరరావు



రాజోలులో పార్టీ పతకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు



అప్పనపల్లి సభలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ అంజిబాబు

సఖినేటిపల్లి: గొంది పంచాయతీ వద్ద గురువారం ఎంపీడీవో జి.భీమారావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం జరిగింది. నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. పార్టీ జెండాను మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ ఎగురవేశారు. పంచాయతీ వద్ద పథకాల బోర్డును శివకుమార్, ఎంపీటీసీ కొల్లాబత్తుల శుభాకర్ ఆవిష్కరించారు. సర్పంచ్ దొండపాటి రవికుమార్, జేసీఎస్ మండల ఇన్‌ఛార్జ్ నల్లి మోహన్, నాయకులు ఒడుగు వెంకట్, తాడి సహదేవ్, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

మెరుగుపడిన జీవన ప్రమాణాలు

కొత్తపేట: రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధితో వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(అముడ) చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు అన్నా రు. 'వై ఏపీ నీడ్స్ జగన్'ను పలివెలలో నిర్వహించారు. పలివెల వంతెన వద్ద దివంగత సీఎం వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. పార్టీ జెండాను, సచివాలయం-2 వద్ద డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీ గునిపే శ్యామల, గంటి సర్పంచ్ సాగి బంగార్రాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు తులా సూర్యనారాయణ, ఉమా కొప్పేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ బి.దుర్గాలక్ష్మీనారాయణ, ధర్మసత్రం చైర్మన్ చపిపడి సాయిబాబు, సచివాలయ కన్వీనర్లు ఇసుకపట్ల పండు, గుండుపల్లి బుల్లియ్య పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి నేతల అవగాహన

సఖినేటిపల్లి: 'వై ఏపీ నీడ్స్ జగన్'ను టేకొట్టిపాలెంలో గురువారం వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించారు. పార్టీ మండల ప్రెసిడెంట్ కుసుమ చంద్రశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్ కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, విజయాలను వివరించారు. బుక్‌లెట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకుడు తాడి సహదేవ్ పాల్గొన్నారు.

నాగుల్లంకలో రూ.35 కోట్లతో సంక్షేమాభివృద్ధి

పి.గన్నవరం: వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల రూపేణా నాగుల్లంక గ్రామంలో ప్రభుత్వం రూ.35 కోట్లు వెచ్చించిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ కొండేటి వెంకటేశ్వరరావు తెలిపారు. నాగుల్లంకలో కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని బూత్ కమిటీల కన్వీనర్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. సొసైటీ చైర్మన్ భీమాల సూరిబాబు, పార్టీ నాయకులు మంగం చిట్టిబాబు, కారుపల్లి శ్రీను, బొక్కా ఏడుకొండలు, చికిలే వెంకటేశ్వరరావు, ప్రసాద్, గ్రంథి మురళి, సోంబాబు తదితరులు పాల్గొన్నారు. ముంగండలో మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కుసుమ చంద్రకళ, నాయకులు వెంకటేశ్వరరావు, మహ్మద్‌వలీ పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించాలి

రాజోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా గెలిపించాలని జెడ్పీటీసీ మట్టా శైలజ అన్నారు. రాజోలు సచివాలయం-1లో సర్పంచ్ రేవు జ్యోతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. బారంవారి వీధిలో పార్టీ జెండా ఎగురవేశారు. ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, పార్టీ మండల అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మట్టా ఏడుకొండలు, గ్రామశాఖ అధ్యక్షుడు కొప్పాడి దుర్గారావు, నాయకులు దార్ల పెదబాబు, బండారు కాశీ పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి రూ.కోట్ల సాయం

మామిడికుదురు: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమం కోసం కోట్లాది రూపాయల ఆర్థిక సాయం అందించారని జెడ్పీటీసీ కశిరెడ్డి అంజిబాబు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ ఇంత భారీగా నిధులు అందిన సందర్భాలు లేవన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' అప్పనపల్లిలో జరిగింది. సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి అధ్యక్షత వహించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ అప్పనపల్లికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి రూపేణా రూ.35 కోట్లు అందాయన్నారు. గ్రామంలో పార్టీ పతకాన్ని ఎగుర వేశారు. ఎంపీటీసీ బొంతు నీలిమ, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్య, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాము, జేసీఎస్‌కన్వీనర్ జక్కంపూడి వాసు, నేతలు తులా గోపాలకృష్ణ, నాగరాజు, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

అయినవిల్లి: ప్రజా సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్ అన్నారు. మడుపల్లి సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' జరిగింది. సచివాలయం వద్ద పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో పల్లెనిద్ర చేశారు. జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పినిపే బుజ్జి, ఎంపీటీసీ పంపన వాణి, పార్టీ గ్రామ అధ్యక్షుడు బొంతు రాంబాబు పాల్గొన్నారు.

పారదర్శకంగా కులగణన నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రియాజ్ హుస్సేన్

మామిడికుదురు: కుల గణనను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్ అన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కుల గణనపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి డిసెంబర్ 10 వరకూ ప్రతి ఇంటికి వెళ్లి, ప్రతిఒక్కరి వివరాలు సేకరించాలన్నారు. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సమష్టిగా సర్వేలో పాల్గొనాలన్నారు. ముందుగా కుటుంబాల ప్రాథమిక సమాచారం నమోదు చేసుకోవాలన్నారు. ఎనిమిదేళ్లలోపు పిల్లలకు బయోమెట్రిక్ అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని కచ్చితత్వంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈఓపీఆర్డీ తోట శ్రీనివాస్ సమావేశంలో పాల్గొన్నారు.

ఘనంగా బాలబాలాజీ స్వామికి లక్ష తులసి పూజ



మలికిపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న లక్ష తులసి పూజ

మామిడికుదురు: కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారికి గురువారం లక్ష తులసి పూజను ఘనంగా నిర్వహించారు. ఆలయ ముఖ్య అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు వివిధ పూజలతో పాటు అమ్మవార్లకు సహస్ర కుంకుమార్చన చేశారు. అనంతరం స్వామివారికి రాజభోగ నివేదన, సాయం కాలార్చన, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు జరిపించారు. లక్ష తులసీ పూజలో 320 మంది భక్తులు కర్తలుగా పాల్గొని, స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ఈఓ జి.మాధవి, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ట్రస్టు బోర్డు సభ్యులు చిట్టాల సత్తిబాబు, కొమ్ముల సూరిబాబు, గూటం శ్రీనివాస్, బత్తుల విజయగంగారత్నం పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

మలికిపురం: కార్తిక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం లక్ష తులసి పూజను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వి.హరప్రసాద్ రాజు ఆధ్వర్యంలో, ఆలయ అర్చకుడు కిలాంబి కృష్ణమాచార్యులు నేతృత్వంలో అర్చకస్వాములు పూజా కార్యక్రమం జరిపించారు.

సీతారామాలయంలో..

అయినవిల్లి: అయినవిల్లి సీతారామాలయంలో గురువారం లక్షతులసి పూజ నిర్వహించారు. వేద పండితులు కప్పగంతుల చంటి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు లక్ష్మణాచార్యులు ఈ పూజలు జరిపారు.

సంక్షిప్తంగా..

విద్యార్థులకు ఐరన్ సిరప్ అందజేత

ఆలమూరు: అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంపీపీ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం ఐరన్ సిరప్ డ్రాప్స్ అందజేశారు. ఎనిమియా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.సువర్చలాదేవి, పి.భవానీశంకర్ స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శించారు. ప్రతి గురువారం ఈ డ్రాప్స్ అందించనున్నట్టు వైద్యాధికారులు పేర్కొన్నారు.

ఘనంగా రాధాకృష్ణుల కల్యాణం

ఆత్రేయపురం: నూతనంగా పునర్నిర్మించిన వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వర, రాధాకృష్ణుల ఆలయంలో గురువారం రాధాకృష్ణుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు వాడపల్లి సాయికుమార్ ఈ కల్యాణం జరిపించారు. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం గ్రామోత్సవం జరిగాయి.

ఘనంగా పడి పూజ, లక్ష బిల్వార్చన

ఆలమూరు: మండలంలోని చెముడులంక గ్రామం మంతటా శరణుఘోషతో మార్మోగిపోయింది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు రూ.లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన 18 మెట్ల పడి పూజ, లక్ష బిల్వార్చన బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. గురుస్వాములు రేపల్లెకు చెందిన తోట శివశంకరస్వామి, కడియపులంకకు చెందిన తాడాల వీరవెంకట్రావు స్వామి, గ్రామానికి చెందిన గారపాటి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ తమ్మన కుటుంబ సభ్యులు స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. భక్తిగీతాలు అలరించాయి.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొత్తపేట: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 11 కేవీ లైన్ మార్పు చేసేందుకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అమలాపురం ఈఈ ఎం రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపేట, వాడపాలెం, గంటి, పలివెల, అవిడి, ఖండ్రిగ, మందపల్లి, ఏనుగుల మహల్ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కొత్తపేట ఎస్సైగా జ్వాలాసాగర్

కొత్తపేట: కొత్తపేట ఎస్సైగా డి.జ్వాలాసాగర్ గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. మారేడుమిల్లి సర్కిల్ గుర్తేడు స్టేషన్ ఎస్సైగా ఉన్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడి ఎస్సై వి.మణికుమార్ కాకినాడ జిల్లా ఎస్పీ ఆఫీసులో రిపోర్టు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

బాధితులకు ఆర్థిక సాయం

రావులపాలెం: వివిధ ప్రమాదాల్లో గాయపడిన ఇద్దరికి కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు గురువారం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. విద్యుదాఘాతంతో గాయపడిన గోపాలపురం గ్రామానికి చెందిన దున్నే దుర్గకు రూ.10 వేలు అందజేశారు. చెట్టుపై నుంచి కిందపడి వెన్నుగాయంతో నడవలేని స్థితిలో ఉన్న చిన్నంవారిపాలేనికి చెందిన యాండ్ర కృష్ణమూర్తికి రూ.10 వేలు ఇచ్చారు.

నిత్యాన్నదానానికి రూ.10,116 విరాళం

అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి రాజమహేంద్రవరానికి చెందిన నామ సత్యపెద్దిరాజు తన కుమార్తె తులసి మీనాక్షి పేరున రూ.10,116 గురువారం విరాళంగా అందజేశారు. దీనిని ఆలయ పాలక మండలి సభ్యుడు దామిశెట్టి బుజ్జికి ఇచ్చారు.

బంచ్ ఫీడింగ్ ప్రదర్శన

కొత్తపేట: అరటి పంటలో పోషక లోపాలను అరికట్టి, నాణ్యమైన అధిక దిగుబడులకు బంచ్ ఫీడింగ్ అనే సేంద్రియ విధానం దోహదపడుతుందని పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్నగూడెం డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యానకళాశాల విద్యార్థులు రైతులకు సూచించారు. కళాశాల బీఎస్సీ హార్టికల్చర్ నాలుగో సంవత్సర విద్యార్థుల బృందం గ్రామీణ ఉద్యాన అనుభవ కార్యక్రమం (ఆర్‌హెచ్‌డబ్ల్యూఈపీ) కింద కొత్తపేట మండలం వానపల్లిలో 110 రోజుల వ్యవసాయ విజ్ఞాన కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన రైతు గనిశెట్టి శ్రీనివాస్‌కు చెందిన 9 ఎకరాల అరటి తోటలో గురువారం బంచ్ ఫీడింగ్ ప్రదర్శన నిర్వహించారు. అరటికి వ్యాపిస్తున్న తెగుళ్ల నివారించి, పోషక లోపాలను అరికట్టవచ్చని, నాణ్యతతో అధిక దిగుబడి సాధించవచ్చని విద్యార్థులు తెలిపారు.